


మన **జనప్రగతి**

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 సంచిక : 106 పేజీలు : 8 వెల : రూ.2/- బుధవారం 13 మే 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

- ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు
- ఎన్‌డి ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక






**గౌహతి,మన జనప్రగతి మే 12:** అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు.అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు.హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో, మిగతా2లో...

# నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

## పేపర్ లీక్ వ్యవహారంతో ఎన్‌టిఏ నిర్ణయం

## సిబిఐ విచారణకు ఆదేశించినట్లు వెల్లడి




**న్యూఢిల్లీ,మన జనప్రగతి మే 12:** జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ–2026ను రద్దు చేసారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్ష సంస్థ (ఎన్‌టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న జరిగిన మిగతా2లో...

# తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

- డిప్యూటి స్పీకర్‌గా రవిశంకర్ ఎన్నిక



**చెన్నై,మన జనప్రగతి మే 12:** తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే జేసీడీ ప్రభాకర్ మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీవీకేకు చెందిన మరో ఎమ్మెల్యే రవిశంకర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు ప్రోటెం స్పీకర్ ఎంవీ కరప్పయ్య తెలిపారు. తొలుత ప్రభాకర్ నామినేషన్‌ను ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ప్రతిపాదించారు. ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా స్పీకర్ ఎన్నిక జరిగింది.

మిగతా2లో...

# 24 గంటల్లోనే వాహన రిజిస్ట్రేషన్

రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అమరావతి,మన జనప్రగతి మే 12:** ఏపీలో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ పక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై 24 గంటల్లోనే కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయనున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. మిగతా2లో...

# కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు

● దశలవారిగా 1275 ఖాళీల భర్తీ ● పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యం ● అధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత



**అమరావతి,మన జనప్రగతి మే 12:** కొత్తగా ప్రతిపాదించిన 5 ఫైర్‌స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. విశాఖపట్నం పశ్చిమ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఫైర్‌స్టేషన్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖలో 1,275 ఖాళీలను దశల వారీగా భర్తీ చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ పనితీరుపై అనిత సచివాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫైర్‌స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. జాబ్ క్యాలెండర్‌లో ఉన్న 305 పోస్టుల నియామక పక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫైర్ సిబ్బంది స్పందన సమయాన్ని 30 నిమిషాల నుంచి 15 నిమిషాలకు తగ్గించాలని మార్గనిర్దేశం చేశారు. పరిశ్రమల సహకారంతో ఫైర్ అవుట్‌పోస్టుల ఏర్పాటును పరిశీలించాలని హోంమంత్రి అనిత సూచించారు. ఫైర్ టెండర్ల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. సెజ్ ప్రాంతాల్లో సమష్టి స్టేషన్ల ఏర్పాటుపై

మిగతా2లో...

# ప్రతిభ చాటుతున్న బీసీ సంక్షేమ స్కూళ్ల విద్యార్థులు

- టెన్త్‌లో ర్యాంకులు సాధించిన వారికి మంత్రి అభినందనలు
- 400 మంది విద్యార్థులకు పురస్కారాలు, మెమొంటోలు




**విజయవాడ,మన జనప్రగతి మే 12:** టెన్త్ క్లాస్‌లో మంచి మార్కులు సాధించిన గురుకుల విద్యార్థులను మంత్రి సవిత సత్కరించారు. దాదాపు 400 మంది విద్యార్థులకు పురస్కారాలు, మెమోంటోలను అందజేశారు. టెన్త్ క్లాస్‌లో ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థిని, నంద్యాలకు చెందిన సాయి శ్రీ 596 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం అంతా బీసీ సంక్షేమ స్కూల్స్‌వైపే చూడ్డానికి కారణం ప్రిన్సిపాల్స్, సెక్రటరీస్, డైరెక్టర్లు అని అన్నారు. బీసీ సంక్షేమ స్కూళ్లలో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు నిరూపించారన్నారు. వేదిక మీద చాలామంది గవర్నమెంట్ స్కూళ్లలో చదువుకున్నవారే ఉన్నారన్నారు. ’తల్లిదండ్రులు మమ్మల్ని నమ్మి.. మీ బిడ్డలను బీసీ సంక్షేమ స్కూల్స్‌కు పంపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు’ అని మంత్రి మిగతా2లో...

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- మరింత బలపడే అవకాశం ఉందన్న వాతావరణశాఖ



**విశాఖపట్టణం,మన జనప్రగతి మే 12:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. రానున్న 48 గంటల్లో ఇది మరింత బలపడే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. కోస్తా జిల్లాల్లో వచ్చే ఐదు రోజుల పాటు వానలు పడే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. రాయలసీమ నుంచి తమిళనాడు, కర్ణాటక వరకు ద్రోణి విస్తరించి ఉందని అధికారులు చెప్పారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈరోజు ఉదయం 8:30 గంటల సమయానికి అదే ప్రాంతంలో కొనసాగుతోందని ఐఎండీ తెలిపింది. ఇది సముద్ర మట్టానికి సగటున 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకూ విస్తరించి ఉందని వెల్లడించింది. ఇది రాబోయే 48 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది. నైరుతి ప్రాంతం కాకుండా మిగిలిన బంగాళా ఖాతం, అండమాన్ సముద్రంలో వాతావరణం మిగతా2లో...



# కృష్ణా జలాల వినియోగంపై చర్చ

- ఎపికి 10 , తెలంగాణకు 16 టిఎంసిల కేటాయింపు

**హైదరాబాద్,మన జనప్రగతి మే 12:** ఏపీ, తెలంగాణ తాగునీటి అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించుకోవాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్‌లో జరిగిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశంలో మిగతా2లో...

# బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

- పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా దృష్టి



**గజ్వేల్,మన జనప్రగతి మే 12:** బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఆరు గంటలుగా కొనసాగింది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు పక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ మిగతా2లో...

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
13 -05-2026

# అసోం సిఎంగా హిమంత బిశ్వశర్మ

(మొదటి పేజీ తరువాయి)

అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య పార్టీలైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమికి 19 సీట్లు వచ్చాయి. భాజపా ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా.. దాని కూటమి భాగస్వాములైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీఏ రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా అతడి వద్ద తుటాలు లభ్యమయ్యాయి. వెంటనే అనుమానితుడిని బసిస్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టామన్నారు. హిమంత ప్రమాణస్వీకార కార్యక్రమానికి పీఎం మోదీ సహా పలువురు కీలక నేతలు హాజరైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

# నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

(మొదటి పేజీ తరువాయి)

నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పరీక్ష ఫీజు చెల్లించనక్కర్లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత మళ్లీ అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని పేర్కొంది. ఇక, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది. ఈనెల 3న జరిగిన నీట్ పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ రాజస్థాన్‌లోని సికార్‌లో పరీక్షకు 42 గంటల ముందు వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం.. నీట్ ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో పోలి ఉండటం గమనార్హం. కొన్ని ప్రశ్నల్లోని జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఆ ప్రాక్టీసు పేపరు కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా దర్యాప్తులో వెల్లడైంది. ఆ వ్యక్తి ఈనెల 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని.. ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని అధికారులు తెలిపారు. ఆ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని విద్యార్థులకు రూ.20వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారని, కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలుచేశారని గుర్తించామని రాజస్థాన్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ప్రతిభ చాటుతున్న బీసీ సంక్షేమ స్కూళ్ల విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. తల్లిదండ్రులు కోరుకున్న విధంగానే విద్యార్థులకు మంచి మార్కులు వచ్చాయని తెలిపారు. రోజుకి 20 గంటలు పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ సంక్షేమ స్కూల్స్‌పై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. అధికారంలోకి రాగానే డైట్ బిల్లు రూ.110 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మస్కిటో మెష్, ఇన్వెటర్స్, ఆర్వో ఎ÷-లాంట్స్, సన్న బియ్యం, 100 డేస్ యాక్షన్ ఎ÷-లాన్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇంట్లో ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' అందిస్తున్నామన్నారు. విద్యతో పాటు స్పోర్ట్స్ డెవలప్ చేసే దిశగా కృషి చేస్తున్నామని మంత్రి చెప్పారు. 1500 టాయిలెట్స్ బీసీ స్కూళ్లలో రెడీ అవుతున్నాయని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం మంచి రాజధాని నిర్మిస్తున్నామని తెలిపారు. ఎంజేపీ గురుకులాల్లో ప్రస్తుతం స్కూల్స్ మాత్రమే ఉన్నాయని.. 6 కాలేజీల ఏర్పాటుకు అనుమతి వచ్చిందని మంత్రి అన్నారు. బీసీ సంక్షేమ స్కూళ్లలో చదివే విద్యార్థులకు ఇంటర్నేషనల్ అవార్డ్స్ కూడా వచ్చాయన్నారు. బీసీ సంక్షేమ స్కూళ్లలో ఒక హాస్టల్ విద్యార్థికి 75 వేల రూ.లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు.

# జగన్‌వి నీతి మాలిన రాజకీయాలు

**అభివృద్ధి అంటే గిట్టని వైసిపి నేత**

**అమరావతిని చూసి ఓర్వలేక మావిగన్ జపం**

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం,మన జనప్రగతి మే 12:** మూడు రాజధానుల వ్యవహారం ముగిసినా..ఇప్పుడు మావిగన్ పేరుతో జగన్ విన్యాసాలు చేస్తున్నారని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక జగన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. మంగళవారం మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి లాంటి దుర్మార్గుడి చూపు రాష్ట్రంపై పడకూడదని నాడు ఆయన తండ్రే తరిమేశారని ఆరోపించారు. ప్రజావేదిక కూల్చివేతతో జగన్ రెడ్డి రాష్ట్రంపై తన దుర్మార్గాలకు శ్రీకారం చుట్టారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల పేరుతో అధికారంలో ఉన్న ఐదేళ్లు అరాచకం సృష్టించారని మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహించారు. భూములిచ్చిన రైతన్నలను పోలీసుల లాఠీలతో కొట్టించి, బూటు కాళ్లతో తన్నించారని విమర్శించారు. పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేసినోళ్లు కూడా నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని క్విడ్ ప్రో కో ద్వారా ప్రజల ఆస్తులను దోచారని మండిపడ్డారు. ఐదేళ్లు అడ్డగోలుగా దోచుకుని అమరావతి నిర్మాణంపై నిందలేయడం సిగ్గుచేటని అన్నారు. మావిగన్ అంటూ ఇప్పుడు మాట్లాడే వైసీపీ నేతలు.. గత ఐదేళ్లు ఏం చేశారు..? అని ప్రశ్నించారు. జగన్ రెడ్డికి భజన చేయడం తప్ప వైసీపీ నేతలు సొంత బుర్రలు వాడటం మానేశారని సెటైర్లు గుప్పించారు.అమరావతే రాజధాని అని ఒకసారి.. మూడు రాజధానులని మరోసారి.. ఇప్పుడు మావిగన్ అంటూ నీతి లేని వ్యాఖ్యలు చేస్తున్నారని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. కృష్ణా గుంటూరు జిల్లాల్లోని వైసీపీ నేతలు జగన్ రెడ్డికి భజన చేయడం తప్ప రాష్ట్రాభివృద్ధి పట్టదా..? అని నిలదీశారు. మూడు ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాయలసీమకు గతంలో కియా, ఇప్పుడు డ్రోన్స్, డిఫెన్స్, రాయల్ ఎన్ ఫీల్డ్ తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఉత్తరాంధ్రలో భోగాపురం, గూగుల్ డేటా సెంటర్, అర్సెలార్ మిట్టల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు నీతులు మాట్లాడుతున్న బియ్యం దొంగ ఐదేళ్లలో బందరు పోర్టు ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేర్ని నాని తన స్థాయి మరిచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురించి మాట్లాడుతున్నారని కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్యసేవల ట్రయల్ రన్

**స్వయంగా పరిశీలించిన మంత్రి దామోదర**

**జూన్‌లో ప్రారంభిస్తామని వెల్లడి**



**హైదరాబాద్,మన జనప్రగతి మే 12:** సనత్‌నగర్ టిమ్స్‌లో జరుగుతున్న వైద్య సేవల ట్రయల్ రన్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. హాస్పిటల్ బ్లాకులన్నీ మంత్రి కలియ తిరిగారు. ఓపీ రిజిస్ట్రేషన్, ఐపీ వార్డులు, ఎమర్జెన్సీ డిపార్ట్ మెంట్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ల్యాబులు, మెకనైజ్డ్ ల్యాండ్రీ, కిచెన్ తదితర అన్ని డిపార్ట్‌మెంట్లను మంత్రి పరిశీలించారు. పెండింగ్ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్‌కు నీళ్లు, పవర్ సప్లైలో ఎలాంటి ఆటంకం ఉండకూడదని, 24 గంటల సరఫరా ఉండాలని మంత్రి సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో రాజీ ఉండకూడదని, అన్ని ఫ్లోర్లలో మరోసారి పూర్తిస్థాయి పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. రిసెప్షన్ ఏరియా, హెల్ప్ డెస్క్, ఓపీ కౌంటర్లు, వెయిటింగ్ హాల్, ఓపీ కన్సల్టేషన్ రూమ్స్, డయాగ్నస్టిక్స్, ఇన్ పేషెంట్ వార్డులు, ఫార్మసీ తదితర ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి.. రిజిస్ట్రేషన్ కౌంటర్స్, ఫార్మసీ కౌంటర్స్ పెంచాలని మంత్రి సూచించారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్స్ రే, అల్ట్రాసౌండ్ తదితర యంత్రాలను పరిశీలించిన మంత్రి.. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ యంత్రాలు పూర్తిస్థాయిలో పేషెంట్లకు ఉపయోగపడాలని, ఇందుకు అవసరమైన డాక్టర్లు, ఇతర సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రారంభం నాటికి అన్ని సౌకర్యాలతో హాస్పిటల్‌ను సిద్ధం చేయాలని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. జూన్‌లో సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తామని అన్నారు. ఇక్కడ సక్సెస్‌ఫుల్‌గా వైద్య సేవల ట్రయల్ రన్ జరుగుతోంది.కొన్ని ఫినిషింగ్ వర్క్స్ జరుగుతున్నాయి. ఆ పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించామన్నారు. ఇది వెయ్యి బెడ్ల హాస్పిటల్, ఇందులో 300 ఎమర్జెన్సీ బెడ్లు ఉంటాయి. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల ప్రాణాలు నిలిపే గొప్ప హాస్పిటల్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నాం. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలు, ఆర్గాన్ ట్రాన్స్‌ఎ÷-లాంటేషన్ సర్జరీలకు ఈ హాస్పిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఉంటుందని వివరించారు.

# తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ప్రోటెం స్పీకర్‌గా తన పాత్ర ముగిసినట్టు కరుప్పయ్య ప్రకటించారు. ఆ వెంటనే సభాసాంప్రదాయం ప్రకారం స్పీకర్ ప్రభాకర్‌ను ఆయన చైర్ వరకూ సభానేత కేఏ సెంగోట్టియన్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ తోడ్కొని వెళ్లారు. ఆయనకు అభినందనలు తెలిపారు. స్పీకర్‌గా ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన వెంటనే డిప్యూటీ స్పీకర్ ఎన్నికను చేపట్టారు. డిప్యూటీ స్పీకర్ పదవికి తురైయూర్ టీవీకే ఎమ్మెల్యే ఎం.రవిశంకర్ ఒక్కరే నామినేషన్ వేశారని, దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైందని ప్రభాకర్ ప్రకటించారు. రవిశంకర్ నామినేషన్‌ను సెంగోట్టియన్ ప్రతిపాదించారు.

# 24 గంటల్లోనే వాహన రిజిస్ట్రేషన్

(మొదటి పేజీ తరువాయి)

వాహనదారులకు వేగవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. డీలర్ టెంపరరీ రిజిస్ట్రేషన్ అనంతరం 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్ కు ఆమోదం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఫ్యాన్సీ నంబర్ వాహనాలకు మాత్రమే మినహాయింపు ఉంటుందని మంత్రి తెలిపారు. గడువులోపు సంబంధిత అధికారులు స్పందించకపోతే ఆటోమేటిక్‌గా రిజిస్ట్రేషన్ ఆమోదం అయినట్లు పరిగణించనున్నట్లు తెలిపారు. సెలవు రోజుల్లో కూడా ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్‌ను ఆమోదిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లకు చెక్ పెట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, సులభంగా సేవలు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కొత్త విధానం అమలు చేయనున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు.

# కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

దృష్టిసారించాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఫైర్‌సేఫ్టీ అధికారుల నియామకం తప్పనిసరిగా చేయాలని స్పష్టం చేశారు. లైసెన్స్ పొడిగింపులకు ÷ర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలని సూచించారు. అడవిలో అగ్నిప్రమాదాల నియంత్రణలో డ్రోన్ల వినియోగంపై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యర్థాలపై సరైన వర్గీకరణ లేకపోవడంతో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్లలో ÷ర్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశర చేశారు. 'ఆపద మిత్ర' తరహాలో యువతకు స్వచ్ఛంద సేవా శిక్షణను విస్తరించాలని సూచించారు. సింగపూర్, స్విట్జర్లాండ్ విపత్తు నిర్వహణ విధానాలపై అధ్యయనం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ఛత్తీస్‌గఢ్, చండీగఢ్ నమూనాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. అగ్నిమాపక అత్యవసర సేవలను 112 సేవలతో సమన్వయం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

సాధారణంగా ఉంటుందని చెప్పింది. ఈ వారం చివరి నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లోని కొన్ని ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాల ప్రవేశానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని ఐఎండీ తెలిపింది. ఓ ప్రకటన జారీ చేసింది.

# కృష్ణా జలాల వినియోగంపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ఇరు రాష్ట్రాల ఈఎన్‌సీలు, ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీల వినియోగానికి కేఆర్ఎంబీ అనుమతించింది. తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టీఎంసీల వినియోగానికి అంగీకారం తెలిపింది. ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని సమావేశంలో తెలంగాణ అధికారులు కేఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లారు.

# బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఎలోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా సుదీర్ఘ చర్చ కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా నేతలతో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల తెలంగాణ పర్యటనపైనా కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. బండి సంజయ్ కుమారుడి కేసు వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం గురించి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వివరించినట్లు సమాచారం. కొత్తగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైనా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించారు. అలాగే ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బలంగా పోరాటాలు చేయాలని నేతలను కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పార్టీ బలోపేతం, కొత్త కమిటీల నియామకంపై దృష్టి సారించారు.

# భగీరథకు సిట్ నోటీసులు

- నేడు విచారణకు రావాలని ఆదేశం



**హైదరాబాద్,మన జనప్రగతి మే 12:**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం భగీరథ్‌కు నోటీసులు జారీ చేసింది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు ఆదేశించారు. సిట్ అధికారులు బుధవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌ను విచారించనున్నారు. ఈ కేసుకు సంబంధించిన పలు అంశాలపై ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు సమాచారం. బాధితురాలి స్టేట్‌మెంట్ నమోదు చేసిన అనంతరం పోలీసులు ఈ కేసులోని సెక్షన్లను మార్చారు. గతంలో నమోదు చేసిన పోక్సో యాక్ట్ సెక్షన్లను సవరించారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక



# జనగణన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 12:-** జనగణన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.మంగళవారం ఓర్వకల్లు మండలం సోమయాజుల పల్లె గ్రామంలో ఎన్యూమరేటర్ లు ఇంటింటికీ వెళ్లి చేపడుతున్న జన గణన ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వడ్డే సుబ్బమ్మ కు ఎన్యూమరేటర్ డిజిటల్ యాప్ లో వివరాల నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు.జనగణనలో తప్పులు లేకుండా అప్రమత్తంగా పని చేయాలని కలెక్టర్ ఎన్యూమరేటర్ కు సూచించారు. సంబంధిత యాప్ లో ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ ఎన్యూమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. జనగణన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా జనగణన సిబ్బందికి సహకరించి సరైన సమాచారాన్ని ఇవ్వాలని, ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వం నుండి అందే ప్రయోజనాలు ఏవి కూడా పోవు అనే విషయం గురించి కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు. మీరు అందించే వ్యక్తిగత వివరాలు ఏవి కూడా దుర్వినియోగం అవ్వవన్నారు. వడ్డే సుబ్బమ్మ ఇంటి యొక్క వ్యక్తిగత గృహ మరుగుదొడ్డి పడిపోయింది అని విషయం తెలుసుకున్న కలెక్టర్ వెంటనే వాటిని మరమ్మతులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. అనంతరం వడ్డే సుబ్బమ్మ తో మాట్లాడుతూ పెన్షన్ సరైన సమయానికి వస్తుందా? రేషన్ అందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే విషయాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంచార్జి కర్నూలు ఆర్డీఓ అనురాధ, ఓర్వకల్లు తహశీల్దార్ విద్యా సాగర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# వచ్చే వారం నాటికి జిల్లాలో ఉల్లి డీహైడ్రేషన్ యూనిట్ల ఏర్పాటుకు


- ప్రతిపాదనలు సిద్ధం చేయండి.జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 12:-** వచ్చే మంగళవారం నాటికి జిల్లాలో ఉల్లి డీహైడ్రేషన్ యూనిట్లను SHG గ్రూపుల ద్వారా ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఉద్యాన, ఫుడ్ ప్రాసెసింగ్, మెప్మా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఉల్లి సాగు మరియు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లి సాగులో దిగుబడిని పెంచడానికి మెరుగైన రకపు విత్తనాలను వాడటం మరియు విత్తనాలు నాటేందుకు 'సీడ్ డ్రిల్లర్' యంత్రాలను సబ్సిడీపై రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. ఉల్లి పంట కోసిన తర్వాత ఉల్లిపాయల ప్రాసెసింగ్ కోసం డీహైడ్రేషన్ యూనిట్లు మరియు నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ అంశాలన్నింటిపై పూర్తి స్థాయి నివేదికను సిద్ధం చేసి ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, మెప్మా పిడి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పులివెందులలో ఘనంగా డా.కుల్లాయప్ప వర్ధంతి

- దివ్యాంగులకు గృహోపకరణాల పంపిణీ





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మే 12:**దివంగత ప్రముఖ వైద్యులు డాక్టర్ కుల్లాయప్ప ఐదవ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన సంస్మరణ కార్యక్రమానికి వారి కుటుంబసభ్యులు ఏరూరు సంజయ్,సాయి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు.అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులు దివ్యాంగులకు గృహోపకరణాలు,కుట్టు శిక్షణాకేంద్రానికి ఆర్థిక సాయం అందించారు.తదనంతరం స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ పులివెందుల పట్టణం పూలంగళ్ళ సర్కిల్ సమీపంలో కొన్నిదశాబ్దాలపాటు వైద్యశాలను ఏర్పాటు చేసి,ఆర్ఎంపీ డాక్టర్ గా ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్యసేవలశీదించిన, మంచిమనసున్న మానవతామూర్తిగా ఈప్రాంత ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న డాక్టర్ ఏరూరు కుల్లాయప్ప చిరస్మరణీయుడని, ఆయన స్మారకార్థం వారికుటుంబసభ్యులు దివ్యాంగులకు చేయూతనందించడం అభినందనీయమని తెలిపారు.ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి,డాక్టర్ కుల్లాయప్ప మనవళ్లు ఏరూరు సంజయ్,సాయి,టైలరింగ్ ట్రైనింగ్ టీచర్ మల్లీశ్వరి, సంఘ కార్యవర్గసభ్యులు శివాజీ,రాజారెడ్డి,శేషాద్రిరెడ్డి,శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 12:-**హనుమాన్ జయంతి సందర్భంగా కర్నూలు ధర్మపేటలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.విఆర్ హాస్పిటల్ అధినేత సి.వాసిరెడ్డి దాదాపు 400 భక్తులకు అన్నదానము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానాలు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భక్తులందరికి హనుమంతుని యొక్క శక్తి, బలం, ఆరోగ్యం, ఐశ్వర్యాన్ని అందించి మీ జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలని కోరుకుంటున్నాం అన్నారు. పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రసాదాలు , భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్. హాస్పిటల్ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జలధార జలహారతి పనులతో భూగర్భ జలాల పెంపు

## చెరువుల అనుసంధానం ద్వారా రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 12:-**జిల్లాలో "జలధార జలహారతి" కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం జరుగుతుందని, తద్వారా చెరువుల అనుసంధానం చేసి రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న జలధారజలహారతి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమయాజులపల్లె చెరువులో చేపట్టిన పూడికతీత పనులను కలెక్టర్ ప్రారంభించి అక్కడ చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సోమయాజులపల్లె చెరువులో చేపట్టిన పూడికతీత పనులను పరిశీలిస్తూ ఎక్కువ మంది ఉపాధి హామీ శ్రామికులకు ఉపాధి పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా అధికారులను ఆదేశించారు. ఇక్కడ చేపడుతున్న పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా అధికారులను ఆదేశించారు. చెక్ డ్యామ్ మరమ్మతులకు సంబంధించిన ఎస్టిమేట్ లు సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా జల హారతి కార్యక్రమంలో భాగంగా మొత్తం 4,100 పనులను గుర్తించామని, అందులో 2,100 పనులకు మంజూరు చేశామన్నారు. ఇప్పటికే 1,100 పనులు గ్రౌండింగ్ దశకు చేరుకున్నాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల స్థాయిని పెంచడం, చెరువులను నింపడం, రైతులకు సాగునీరు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సోమయాజులపల్లె చెరువు నీటి విస్తీర్ణం సుమారు 8.5 ఎఫ్‌టీఎం సామర్థ్యంతో ఉండగా, కొమరోలు ప్రాంతం నుండి వచ్చే ఫీల్డ్ వాటర్‌ను రాజుకత్వ కాలువ ద్వారా వర్షాకాలంలో చెరువులోకి మళ్లించేలా ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. చెరువులో నీరు సమృద్ధిగా నిల్వ చేసిన అనంతరం అదనపు నీటిని కొమ్మచెరువుకు వెళ్తాయని, అక్కడి నుండి నంద్యాల జిల్లాలోని మంచాలకట్ట చెరువుకు నీటిని పంపించే విధంగా చెరువుల అనుసంధానం చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. చెరువుకు చెరువు అనుసంధానం ద్వారా వర్షపు నీరు వృథా కాకుండా నిల్వ చేయడంతో పాటు భూగర్భ జలాల పెంపు సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ చెరువుకు సంబంధించిన పూడికతీత పనుల కోసం సుమారు 9.60 లక్షల రూపాయల లేబర్ కాంపోనెంట్ బడ్జెట్‌ను కేటాయించమన్నారు. దీని ద్వారా 3,వేల పనిదినాలను కల్పిస్తున్నామన్నారు.. ప్రతిరోజూ సుమారు 100 మంది కూలీలు ఇక్కడ పనిచేస్తున్నారని, వీరికి 30 రోజుల పాటు ఉపాధి లభిస్తుందన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు పెరగడమే కాకుండా, స్థానిక కూలీలకు ఉపాధి కూడా దొరుకుతుందన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా చెరువుల పూడికతీత, ముళ్ళ పొదల తొలగింపు, ఫీడర్ ఛానళ్ల శుభ్రపరిచే పనులు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో నిండే చెరువులకు సంబంధించిన వాగులు, కాలువలు, ఫీడర్ ఛానళ్లను శుభ్రపరిచడం ద్వారా అన్ని చెరువులు పూర్తిస్థాయిలో నిండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉపాధి హామీ శ్రామికులు ఉదయం 6 గంటలకే పనులకు హాజరై, ఉదయం 10 గంటలలోపు పనులు ముగించుకుని తిరిగి వెళ్లేలా చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులను శ్రామికులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొన్ని ప్రాంతాల్లో జంగిల్ క్లియరెన్స్ వంటి పనులు యంత్రాలతో చేయాల్సిన అవసరం ఉందని, వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి చెరువును పూడికతీత చేసి, ఫీడర్ చానళ్లను పునరుద్ధరించి, వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంపొందించడం ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జి కర్నూలు ఆర్డీఓ అనురాధ, డ్వామా పిడి నరసింహ రెడ్డి, డ్వామా ఏపిడి పద్మ, ఓర్వకల్లు తహశీల్దార్ విద్యా సాగర్. సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# పచ్చని కర్నూలు లక్ష్యంగా 45 లక్షల మొక్కలను నాటే విధంగా చర్యలు: జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 12:-** పచ్చని కర్నూలు లక్ష్యంగా జిల్లాలో 45 లక్షల మొక్కలను నాటే విధంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ గ్రామంలోని కాల్వబుగ్గ నర్సరీని సందర్శించి, మొక్కల పెంపకాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం పచ్చదనం 36 శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 6 శాతం మాత్రమే ఉందన్నారు. అందుకే ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు అన్ని శాఖలను సమన్వయం చేస్తూ కార్యాచరణ రూపొందించామన్నారు. డ్వామా ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు, అటవీ శాఖ ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు, మిగిలిన 25 లక్షల మొక్కలను వివిధ సంస్థలు, విద్యా సంస్థలు మరియు ఇతర విభాగాల సహకారంతో నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. డ్వామా వారు మొక్కల పెంపకానికి సంబంధించి ఇప్పటికే 3 ప్రధాన నర్సరీలలో భారీ స్థాయిలో మొక్కల పెంపకం చేపట్టారన్నారు.ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ నర్సరీలో 3 లక్షల మొక్కల పెంపకం జరుగుతుండగా, ఆలూరు ప్రాంతంలో సుమారు 3.5 లక్షల మొక్కలు, బనవాసి ప్రాంతంలో 3 లక్షలకు పైగా మొక్కల పెంపకం కొనసాగుతోందన్నారు. అదే విధంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో కూడా 10 లక్షలకు పైగా మొక్కలను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సీతాఫలం, టేకు, నేరేడు, ఉసిరి, చింత, కానుగ, వేప వంటి పర్యావరణానికి ఉపయోగకరమైన మొక్కల విత్తనాలను పెంచుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఖాళీ ప్రదేశాలను గుర్తించి మొక్కల నాటకానికి అనువుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ముఖ్యంగా విద్యాశాఖ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, రహదారుల పరిసర ప్రాంతాల్లో మొక్కల నాటకం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు కూడా మొక్కలను అందజేసి ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను పెంచేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. మున్సిపల్ పరిధిలో ప్రతి దుకాణానికి ఒక మొక్క అందజేసి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే రోడ్ల వెంట కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో 45 లక్షల మొక్కలను నాటి వాటిని సమర్థవంతంగా సంరక్షించగలిగితే కనీసం ఒక శాతం పచ్చదనం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మొక్కల ను నాటడం మాత్రమే కాకుండా వాటిని కాపాడి పెంచడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రానున్న జూన్ నెలలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున అదే సరైన సమయంగా భావించి విస్తృత స్థాయిలో మొక్కల నాటడం చేపట్టాలన్నారు. నేటి తరానికి పర్యావరణాన్ని బహుమతిగా అందించే బాధ్యత మనందరిపైనా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి కర్నూలు ఆర్డీఓ అనురాధ, డ్వామా ప్రాజక్టు డైరెక్టర్ నరసింహ రెడ్డి, ఏ.పి.డి పద్మ, ఓర్వకల్లు తహశీల్దార్ విద్యా సాగర్, ప్లాంటేషన్ మేనేజర్ నందకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో భక్తుల ఆకలి కేకలు

- కుంభాభిషేకం వేళ

## అధికారుల ఘోర వైఫల్యం




**చక్రాయపేట మన జనప్రగతి మే 12:** కడప జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం గండి ఆంజనేయస్వామి సన్నిధిలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా భక్తులకు చేదు అనుభవం ఎదురైంది.ఐదేళ్ల విరామం తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుంభాభిషేకం కార్యక్రమాన్ని వీక్షించేందుకు జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆలయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.వేలాది మంది భక్తులు వస్తారని ముందే తెలిసినప్పటికీ,దానికి అనుగుణంగా అన్నదాన కౌంటర్లు పెంచకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.భోజనశాల వద్ద సాధారణ భక్తులు గంటల తరబడి వేచి ఉన్నా ఫలితం లేకుండా పోయింది.కేవలం సేవకులుగా వచ్చిన వారు,ఆలయ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు మాత్రమే భోజనం సులభంగా అందుతోందని, సామాన్య భక్తులను పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు.ఎండ తీవ్రతకు తోడు ఆకలితో చిన్న పిల్లలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారుల నిర్లక్ష్యం భక్తులకు నరక దర్శనం చేయించింది.గండిలో భోజనం దొరకక, చేసేదేమీ లేక నిరాశతో వెనుదిరుగుతున్న భక్తులకు వేంపల్లి సమీపంలోని శ్రీకృష్ణ మందిర నిర్వాహకులు అండగా నిలిచారు.అక్కడ ఏర్పాటు చేసిన ఉచిత అన్నదానం భక్తుల ఆకలి తీర్చింది.
మరికొందరు భక్తులు కడుపు మార్చుకుని ఖాళీ కడుపుతోనే ఇళ్లకు తిరుగు ప్రయాణమయ్యారు.అట్టహాసంగా ఏర్పాట్లు చేశామని గొప్పలు చెప్పుకునే అధికారులు కనీసం భక్తులకు అన్నం పెట్టడంలో ఎందుకు విఫలమయ్యారు? ఐదేళ్ల తర్వాత జరుగుతున్న ఇంత పెద్ద కార్యక్రమానికి ముందస్తు ప్రణాళిక ఏదీ? అని భక్తులు నిలదీస్తున్నారు.పలు అభివృద్ధి పనులు చేశామని ప్రచారం చేసుకుంటున్న యంత్రాంగం, భక్తుల ప్రాథమిక అవసరమైన భోజన వసతిని గాలికొదిలేయడంపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# డిగ్రీ పరీక్షల్లో 24 మంది విద్యార్థులు డిబార్



**కడప మన జనప్రగతి మే 12:-** యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల డిగ్రీ పరీక్షల్లో 24 మంది విద్యార్థులు డిబార్ అయ్యారు. మంగళవారం అన్నమయ్య జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కెఎస్వీ కృష్ణారావు, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.సుభోష్ చంద్ర విస్తృతంగా తనిఖీ చేశారు. గాలివీడు ఆర్.ఆర్.జి.ఆర్ డిగ్రీ కాలేజీలో 20 మంది, రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నలుగురు విద్యార్థులు కాపీలు రాస్తుంటే గుర్తించి వీరు డిబార్ చేశారు. చిన్న మండెం ప్రియదర్శిని డిగ్రీ కళాశాల కేంద్రాన్ని తనిఖీ చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికీ అబ్జర్వను నియమించి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. హై పవర్ కమిటీ, అలానే స్క్వాడ్ బృందాలు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయన్నారు.

# గోవిందవాడలో ఆర్డిటి ఆధ్వర్యంలో కిషోర బాలికలకు అవగాహన



**బొమ్మనహల్ మన జన ప్రగతి మే 12 :-** మండల పరిధిలోని గోవిందవాడ గ్రామ ఆర్‌డీటీ పాఠశాలలో ఆర్‌డీటీ ఆధ్వర్యంలో కిషోర వికాసం కార్యక్రమం నిర్వహించారు ,ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ..11 నుండి 18 సంవత్సరాల బాలికలకు "మన సమస్యలుమన పరిష్కారం" అంశంపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా బాల్య వివాహాలు,పౌష్టికాహారం,గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ అంశాలపై విద్యార్థినులకు వివరించారు. విద్యతో పాటు మంచి ఆరోగ్య సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుపాల్ బాయి,అంగన్వాడీ టీచర్లు, జడమ్మ,సులోచన,త్రివేణి, మంగమ్మ,మరియు వైద్య సిబ్బంది ఆర్‌డీటీ కోఆర్డినేటర్ కృష్ణయ్య, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# కిషోరి వికాసం శిక్షణపై ఉద్దేహల్‌లో అవగాహన ర్యాలీ




**బొమ్మనహల్ మన జనప్రగతి మే 12:-**మండల పరిధిలో ఉద్దేహాల్ గ్రామంలో ఆర్డిటి ఆధ్వర్యంలో కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు .గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టి బాలబాలికలకు విద్య,ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం,పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహనకల్పించారు.నిర్వాహకులు మాట్లాడుతూ కిషోర బాలబాలికలు చదువుతో పాటు మంచి అలవాట్లు పెంపొంది ంచుకుని సమాజంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు.వేసవి సెలవులను సద్విని యోగం చేసుకుంటూ శిక్షణ ల్లో పాల్గొనాలని తెలిపారు. ఆర్‌డీటీ ఇంజినీర్ చంద్రశేఖర్, ఐసీడీఎస్ సూపర్వైజర్ శాంతకుమారి, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్,అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, నాగవేణి,ఆశ కార్యకర్తలు హరిత,లక్ష్మి మరియు కిషోరి బాలబాలికలు పాల్గొన్నారు.

# భాకరాపేటలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సిద్ధవటం మన జనప్రగతి 12:-** మండలంలోని భాకరాపేటలో వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారి మూల విరాట్‌కు అర్చకులు మధుసూదన్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, కుంకుమార్చన, ఆకు పూజ వంటి విశేష పూజలు నిర్వహించారు. భక్తుల కోర్కెలు తీర్చే దైవం హనుమంతుడని, మంగళవారం రోజున జయంతి రావడం శు భసూచకమని అర్చకులు తెలిపారు. గ్రామస్తుల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తజనం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గొల్లవాణిగుంట బండ్ శుభ్రంగా ఉంచండి: ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



**తిరుపతి మన జనప్రగతి మే 12:-** ప్రజలకు ఆహ్లాదం, ఆరోగ్యం అందిస్తున్న గొల్లవాణిగుంట వాకింగ్ ట్రాక్, బండ్ ను శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఇంజినీరింగ్, ఆరోగ్య శాఖ అధికారులతో కలసి గొల్లవాణిగుంట, రేణిగుంట రోడ్డు, సాయి విష్ణు లేఔట్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులతో పాటు అభివృద్ధి పనులను ఇంచార్జి కమిషనర్ పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. గొల్లవాణిగుంట వాకింగ్ ట్రాక్ శుభ్రం చేయాలని, బండ్ పైన ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని అధికారులను ఆదేశించారు. రేణిగుంట మార్గంలో కుంగిన భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ ను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో జరుగుతున్న పనులను నాణ్యత తో పూర్తి చేయాలని తెలిపారు. ఇంచార్జి కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, డి. ఈ. రమణ, తదితరులు ఉన్నారు.

# గండి క్షేత్రంలో వైభవంగా మహా కుంభాభిషేకం

## - పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**చక్రాయపేట మన జనప్రగతి మే 12:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి ఆంజనేయ స్వామి ఆలయంలో జరుగుతున్న ఆలయ జీర్ణోద్ధరణ మరియు మహా కుంభాభిషేక మహోత్సవాల్లో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఎంపీ అవినాష్ రెడ్డి ఆంజనేయ స్వామిని దర్శించుకుని ఆలయ పునఃప్రారంభ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ప్రార్థించారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రూ.26 కోట్ల భారీ వ్యయంతో గండి క్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ప్రధాన ఆలయంతో పాటు రాజగోపురాల పనులు అత్యంత సుందరంగా పూర్తయ్యాయని,రేపటి నుండి భక్తులకు ఆంజనేయ స్వామి మూలవిరాట్ దర్శనం అందుబాటులోకి వస్తుందని ఆయన వెల్లడించారు.రెండేళ్ల క్రితమే నూతన ఆలయం పూర్తయినప్పటికీ, కొన్ని కారణాల వల్ల ప్రారంభం ఆలస్యమైందని మంగళవారం అత్యంత వైభవంగా ఈ కార్యక్రమం జరగడం సంతోషకరం అన్నారు.రూ.26 కోట్లు వెచ్చించి ఆలయ అభివృద్ధికి సహకరించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి భక్తుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు,ఆలయ అధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీపై వ్యాఖ్యలు బాధ్యతారాహితం: వై. నవీన్




**కడప మన జనప్రగతి మే 12 :-** వైసీపీ నేత నాని ఇటీవల దేశ ప్రధాని నరేంద్ర మోడీ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను బీజేపీ నాయకుడు వై నవీన్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, రాబోయే తరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు పూర్తిగా దేశ ప్రయోజనాల కోసమేనని అన్నారు. అలాంటి నాయకుడిపై అవగాహన లేకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రధాని భద్రతా వ్యవస్థ, కేంద్ర భద్రతా ప్రోటోకాల్‌లు ఎంత కీలకమైనవో తెలియకుండా వైసీపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని నవీన్ విమర్శించారు. దేశ ప్రధానిపై మాట్లాడే ముందు కనీస రాజకీయ పరిజ్ఞానం, బాధ్యత ఉండాలని సూచించారు. రాజకీయ లాభాల కోసం దేశ నాయకత్వాన్ని అవమానించే విధంగా మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో అనేక తప్పిదాలు జరిగాయని, ప్రజలు ప్రస్తుతం తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన అన్నారు. అభివృద్ధి, ఉద్యోగాలు, సంక్షేమం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన నాయకులు తమ వైఫల్యాలను మర్చిపించేందుకు కేంద్ర ప్రభుత్వం మరియు ప్రధాని మోడీపై విమర్శలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రాబోయే ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని సంపాదించి తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని, అనవసర విమర్శలు చేసి రాజకీయ ప్రయోజనం పొందాలని చూడటం వల్ల ఉపయోగం లేదని నవీన్ స్పష్టం చేశారు. దేశం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని మోడీపై మాట్లాడే స్థాయికి వైసీపీ నాయకులు ఇంకా ఎదగలేదని ఘాటుగా వ్యాఖ్యానించారు.దేశ ప్రయోజనాలు, జాతీయ భద్రత, ఆర్థిక అభివృద్ధి విషయంలో ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలకు బీజేపీ ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఇస్తుందని నవీన్ తెలిపారు. అలాగే దేశ నాయకత్వాన్ని అవమానించేలా మాట్లాడే వారిపై ప్రజలు తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని పేర్కొన్నారు.

# నెట్ జీరో & హెల్తీ క్యాంపస్‌ల అమలు లక్ష్యాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- నెట్ జీరో & హెల్తీ క్యాంపస్‌ల అమలుపై జిల్లా కలెక్టర్ సమీక్ష



**కడప టౌన్ మన జనప్రగతి మే 12 :-** జిల్లాలోని బిసి సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను.. "నెట్ జీరో & హెల్తీ క్యాంపస్‌లు"గా మార్చే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత సంక్షేమ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. ప్రభుత్వం దృష్టి సారించిన సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో "నెట్ జీరో & హెల్తీ క్యాంపస్‌లు"గా మార్చే క్రమంలో భాగంగా జిల్లాలోని మహాత్మా జ్యోతిరావు పూలే సంక్షేమ విద్యాలయాలలో కార్యక్రమ అమలుపై సంబంధిత కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు సంవత్సరాల వ్యవధిలో "నెట్ జీరో & హెల్తీ క్యాంపస్"లుగా మార్చే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని పేర్కొన్నారు. మొదటి దశలో సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సంస్థల్లో సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేసి విద్యుత్ వినియోగాన్ని సున్నాకి తీసుకురావాలని తెలిపారు. అలాగే ప్రతి సంస్థలో అల్ట్రా హై డెన్సిటీ మొక్కల పెంపకం, కిచెన్ గార్డెన్లు, గ్రీన్ బౌండరీ వాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి క్యాంపస్‌లో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు, గ్రౌండ్ వాటర్ రీచార్జ్ సదుపాయాలు, వ్యర్థాల వేరు వేరు నిర్వహణ, కిచెన్ వ్యర్థాల నుంచి ఎరువు తయారీ వంటి చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని అన్నారు. విద్యార్థులకు సురక్షిత తాగునీరు, పరిశుభ్రమైన వసతి గదులు, మరుగుదొడ్లు, ఆరోగ్యకరమైన వంటశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం అమలును పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు .ఈ కార్యక్రమంలో.. కేఎంసి అదనపు కమీషనర్ రాకేష్ చంద్రం, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, నెడ్ క్యాప్ జిల్లా మేనేజర్ ఎల్లారెడ్డి, సంబందిత బిసి సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా...

- ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి
- వేశాలమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**తిరుపతి, మన జనప్రగతి మే 12 :-** తిరుపతిలోని వేశాలమ్మ, తాళ్లపాక పెద్ద గంగమ్మ, అంకాలమ్మ, ఇతర ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం వేశాలమ్మ అమ్మవారిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దర్శించుకున్నారు. అంతకుముందు ఆయన ఆలయం వద్దకు రాగానే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో రాష్ట్ర నేతలు సురా సుధాకర్ రెడ్డి, పుష్పావతి యాదవ్, బుల్లెట్ రమణ, కృష్ణ యాదవ్ ఆలయ చైర్మన్ కామాటం జగదీష్ రెడ్డి పాలకమండలి సభ్యులు ఘనస్వాగతం పలికారు. అమ్మవారి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలను చైర్మన్ జగదీష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని టిడిపి మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం నేతృత్వంలో నాయకులు శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అంకాలమ్మ అమ్మవారిని బొజ్జల సుధీర్ రెడ్డి దర్శించుకున్నారు. అక్కడ ఆలయ పాలకమండలి చైర్మన్ తో పాటు సభ్యులు ఘనస్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గం ప్రజలందరికీ గంగమ్మ జాతర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి రైతులకు పంటలు చేతికందే విధంగా అమ్మ ఆశీస్సులు ఉండాలని కోరారు. ఇక ప్రతి ఏటా తిరుపతి నగరంలోని గ్రామదేవతలను దర్శించుకోవడానికి వస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మేడి కుర్తీ విశ్వనాథం, రాజారాం పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# వెంకటాపురం గ్రామంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

## - స్వామివారిని దర్శించుకున్న భూమిరెడ్డి ఉమాదేవి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మే 12:**పులివెందుల మండలం వెంకటాపురం గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో నిర్వహించబడ్డాయి.ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.తెలుగు దేశం పార్టీ యువ నాయకులు పోతుల జ్ఞానేశ్వర్ నాయుడు సాదర ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా భూమిరెడ్డి ఉమాదేవి ఈ వేడుకలకు విచ్చేశారు. గ్రామానికి చేరుకున్న ఆమెకు గ్రామస్థులు,పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఆమె స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.స్వామివారిని దర్శించుకుని ధూపదీప నైవేద్యాలు సమర్పించి,భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.ఈ సందర్భంగా భూమిరెడ్డి ఉమాదేవి మీడియాతో మాట్లాడుతూబలం,బుద్ధి,విద్యను ప్రసాదించే ఆ హనుమంతుని కృపాకటాక్షాలు వెంకటాపురం గ్రామ ప్రజలందరిపై ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని రామభక్తుడైన హనుమంతుని ఆశీస్సులతో మన రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ దేవుడిని ప్రార్థించాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోతుల జ్ఞానేశ్వర్ నాయుడుతో పాటు స్థానిక నాయకులు,కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో ఘనంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర

**● విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో**

**వేలాదిమంది హిందువుల యాత్ర**



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి మే 12:-**ప్రొద్దుటూరులో విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రామేశ్వరంలోని ముక్తి రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద పెద్ద సంఖ్యలో హిందూ భక్తులు ఏకమై భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఈ ర్యాలీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రారంభమై రామేశ్వరం, వన్‌టౌన్ సర్కిల్, గాంధీ రోడ్డు, టీబీ రోడ్డు, వైఎంఆర్ కాలనీ, రాజీవ్ సర్కిల్, శివాలయం మీదుగా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు కొనసాగింది. వెయ్యికి పైగా మోటార్ వాహనాలతో హిందూ బంధువులు భారీ ఎత్తున పాల్గొని శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అచలానంద ఆశ్రమ నిర్వాహకులు విరజానంద స్వామి మాట్లాడుతూ, హనుమాన్ జయంతి సందర్భంగా హిందువులంతా ఐక్యంగా చేరడం ఆనందదాయకమన్నారు. కులాలకు అతీతంగా హిందువులందరూ ఇటువంటి పండుగల్లో పాల్గొని ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. హనుమంతుని శోభాయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, బీజేపీ నాయకులతో పాటు వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రొద్దుటూరు పరిసర గ్రామాల నుంచి వచ్చిన హిందూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెన్నూరులో కనుల పండుగ హనుమాన్ జయంతి ఉత్సవాలు


**● ఆంజనేయ స్వామి దర్శించుకునేందుకు ఆలయాలకు పోటెత్తిన భక్తులు**



**చెన్నూరు మన జనప్రగతి మే 12:-** చెన్నూరు మండలంలో వివిధ గ్రామాల్లో హనుమాన్ జయంతి పురస్కరించుకొని మంగళవారం ఆలయాలు కిటకిటలాడే ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు ఆలయాలకు భక్తులు పోటెత్తారు. చెన్నూరు బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం ఐదు గంటలకే పూజలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు మూలవిరాట్ స్వామివారికి అభిషేకము అలంకరణ నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహానికి పంచామృత అభిషేకం భక్తులచే నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయం పక్కన ఉన్న ఎత్తైన ఆంజనేయ స్వామి విగ్రహానికి అలంకరణ నిర్వహించి పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు హాజరయ్యారు. భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 12 గంటలకు చెన్నూరు కు చెందిన గాలి జర్ల సాంబరాజు వారి కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆంజనేయస్వామి గ్రామోత్సవం నిర్వహించారు. పురవీధుల గుండా స్వామివారిని రథంపై ఊరేగింపు నిర్వహించారు. వివిధ సాంస్కృతి కార్యక్రమాలు కోలాటాలు నిర్వహించారు. చెన్నూరు అబ్బి రెడ్డి గారి వీధిలో పురాతన బాలాంజనేయ స్వామి ఆలయంలో ఈ ఏడాది ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అభిషేక పూజలు అనంతరం సంకీర్తనలు భజనలు నిర్వహించారు. భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. చెన్నూరు సమీపంలో బుడ్డాయిపల్లి గ్రామం జాతీయ రహదారి ప్రక్కన వెలసిన ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు అలంకరణ నిర్వహించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు. మధ్యాహ్నం ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. చెన్నూరు ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామికి అర్చకులు ఉదయం అభిషేక పూజలు అలంకరణ నిర్వహించారు. భక్తులతో తీర్థప్రసాదాలు అందించారు. పెన్నా నది అవతలి ఒడ్డున వెలసిన శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం అర్చకులు ప్రత్యేక అభిషేక పూజలు అలంకరణ నిర్వహించారు. ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. చెన్నూరు మండలం రామనపల్లి గ్రామంలో వలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అలంకరణ నిర్వహించారు భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రతి ఆలయంలోనూ ఉదయం నుంచి సాయంత్రం వరకు హనుమాన్ చాలీసా కీర్తనలు భజనలు నిర్వహించారు.

# పంచముఖి హనుమ జయంతి వేడుకలు

**● అధ్యాత్మిక శోభతో విరాజిల్లిన ఆలయం**



**ఉరవకొండ మన జన ప్రగతి మే 12:-** మంగళవారం హనుమద్ జయంతిని పురస్కరించుకుని డ్రైవర్స్ కాలనీలోని ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజాము నుండే స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా "జై శ్రీరామ్.. జై ఆంజనేయ" అనే నామస్మరణతో మారుమోగింది.ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణ స్వామివారి అలంకరణ. హనుమంతునికి అత్యంత ప్రీతిపాత్రమైన తమలపాకులతో (ఆకు పూజ)స్వామివారిని అత్యంత సుందరంగా అలంకరించారు. ఐదు ముఖాలతో తేజోమయంగా వెలుగుతున్న స్వామివారి విగ్రహాన్ని రంగురంగుల పుష్పమాలలు, తోరణాలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. **వడమాల సమర్పణ:** స్వామివారికి ఇష్టమైన 'వడమాల'ను నివేదించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.**నైవేద్యం మరియు ప్రసాద వితరణ:** ముందుగా సిద్ధం చేసిన గారెలు (వడలు), పండ్లు, కొబ్బరికాయలతో స్వామివారికి మహానైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.డ్రైవర్స్ కాలనీలో జరిగిన ఈ వేడుకలు స్థానికులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి. పంచముఖి ఆంజనేయుని దర్శించుకోవడం వల్ల సకల దోషాలు తొలగి, శుభం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఆ సుందర రూపం, ఆకు పూజ అలంకరణ భక్తులను మంత్రముగ్ధులను చేశాయని దేవస్థానం కమిటీ నిర్వాహకులు ఎయిర్ టెల్ ప్రతాప్ తెలిపారు..

# రామదూత హనుమంతునికి విశేష పూజలు

**● ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మే 12:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పులివెందుల టు కదిరి మార్గాన కంకర మిల్లు వద్ద కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ నిర్వాహకులు షరీఫ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ఆకు పూజ తదితర కైకర్యాల పూజ కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు.వాటిలో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు షరీఫ్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామివారి అనుగ్రహంతో భక్తుల సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి ఆలయ వార్షికోత్సవం అత్యంత ఘనంగా విశేష పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.**ఆలయ అభివృద్ధికి సహకరించండి** అభయ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి భక్తులు వస్తురూపమైనధన రూపేనా సహాయ సహకారాలు అందించిన వారికి ఆలయ ప్రాంగణంలో శిలాఫలకాలు అంతేకాకుండా స్వామివారి కార్యక్రమాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని,ఆలయ గాలిగోపురం ధ్వజస్తంభం తదితర ఆలయ అభివృద్ధి పనులకు భక్తులు సహకరించాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదాన ప్రసాదాలు భక్తులకు అందజతెలిపారు.సహకరించు దాతలు ఆలయం వద్ద నిర్వాహకులు సంప్రదించాలని తెలిపారు.

# బీసీ వెల్ఫేర్‌లో విప్లవాత్మక మార్పులు : మంత్రి సవిత



**విజయవాడ మన జనప్రగతి మే 12 :-** రాష్ట్రంలో బీసీ సంక్షేమ విద్యాసంస్థలు నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలతో ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. మంగళవారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎంజేపీ గురుకులాలు, బీసీ హాస్టళ్ల విద్యార్థులను ఆమె సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, టెన్త్, ఇంటర్ ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ రాష్ట్రంలో నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు, మస్కిటో మెష్‌లు ఏర్పాటు చేసి, సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే 1500 మరుగుదొడ్లు నిర్మించనున్నట్లు వెల్లడించారు.ఎంజేపీ గురుకులాలకు రూ.500 కోట్లతో శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని, విద్యార్థులకు క్రీడా సామగ్రి కూడా అందజేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఒక్కో విద్యార్థిపై ఎంజేపీ గురుకులాల్లో రూ.1.50 లక్షలు, బీసీ హాస్టళ్లలో రూ.75 వేల వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు.టెన్త్‌లో 589 మార్కులు సాధించిన నెల్లూరుకు చెందిన విద్యార్థిని ప్రణీత ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడటంతో ఆమె తల్లి భావోద్వేగానికి గురికాగా, మంత్రి సవిత తల్లీబిడ్డలను అభినందించి ప్రోత్సహించారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా మెమొంటోలు, నగదు బహుమతులు అందజేశారు. అలాగే ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గండి కుంభాభిషేకం వేళ అధికారుల ఘోర వైఫల్యం..!

**● ఏర్పాట్ల అట్టహాసం మాటల్లోనే..భక్తులకు సంతృప్తి..! ● సామాన్య భక్తులకు సంపూర్ణ అన్నదనం ఎక్కడ..? ● భారీ రద్దీకి సరైన ప్రణాళిక ఉందా..? ● సేవకులకు మాత్రమే భోజనం అన్న ఆరోపణలు.. ● అధికారులపై భక్తుల ఆగ్రహం**



**పులివెందుల స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మే 12:-** కడప జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన కుంభాభిషేకం వేడుకలు భక్తులకు చేదు అనుభవంగా మారాయి. ఐదేళ్ల విరామం తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ మహోత్సవాన్ని వీక్షించేందుకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.అయితే, ఈ భారీ రద్దీకి అనుగుణంగా కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆలయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.వేలాది మంది భక్తులు వస్తారని ముందే తెలిసినప్పటికీ,అన్నదాన ఏర్పాట్లు సరిపడా చేయకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భోజనశాల వద్ద సాధారణ భక్తులు గంటల తరబడి వేచి ఉన్నా, వారికి భోజనం అందకపోవడంతో నిరాశకు గురయ్యారు.మరోవైపు,సేవకులు,ఆలయ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు మాత్రమే సులభంగా భోజనం అందుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎండ తీవ్రతతో పాటు ఆకలి బాధలు చిన్న పిల్లలు, వృద్ధులను తీవ్రంగా వేధించాయి. సరైన ప్రణాళిక లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యం వల్ల భక్తులు నరకయాతన అనుభవించాల్సి వచ్చింది.గండిలో భోజనం దొరకక నిరాశతో వెనుదిరుగుతున్న భక్తులకు వేంపల్లి సమీపంలోని శ్రీకృష్ణ మందిరం వేంపల్లి నిర్వాహకులు అండగా నిలిచారు.అక్కడ ఏర్పాటు చేసిన ఉచిత అన్నదానం భక్తుల ఆకలి తీర్చింది. అయినప్పటికీ,మరికొందరు భక్తులు ఖాళీ కడుపుతోనే ఇళ్లకు తిరుగు ప్రయాణం కావాల్సి వచ్చింది.అట్టహాసంగా ఏర్పాట్లు చేశామని ప్రకటించిన అధికారులు, కనీస భోజన వసతులు కల్పించడంలో ఎందుకు విఫలమయ్యారని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ భారీ కార్యక్రమానికి సరైన ముందస్తు ప్రణాళిక ఎందుకు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అభివృద్ధి పనులు చేశామని ప్రచారం చేసుకుంటున్న యంత్రాంగం, భక్తుల ప్రాథమిక అవసరమైన అన్నదానాన్ని నిర్లక్ష్యం చేయడం పట్ల భక్తుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఏది ఏమైనా గండి పుణ్యక్షేత్రం నందు సామాన్యుల కంటే ఉన్నతంగా ఉన్నవారికి ప్రాముఖ్యత ఎక్కువ ఉందన్నడంలో ఎటువంటి సందేహం లేదు. ఆ పద్ధతి ఎన్నటికీ మారుతుందో మరి ఆ గర్భగుడిలో ఉన్నటువంటి ఆంజనేయ స్వామికి తెలియాలి మరి..

# సిద్ధవటంలో ఘనంగా పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు




**సిద్ధవటం మన జనప్రగతి 12:-** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా సిద్ధవటం మండలంలో టీడీపి నాయకులు సంబరాలు నిర్వహించారు. స్థానిక పరమాత్మ సేవ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నప్రసాద వితరణ చేసి, పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్, రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యదర్శి కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించి చంద్రబాబు నాయుడు బడుగు, బలహీన వర్గాలకు సముచిత గౌరవం కల్పించారని కొనియాడారు. పల్లా శ్రీనివాసరావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగముని రెడ్డి, చలమయ్య, గంజి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలు




**తొండూరు మన జన ప్రగతి:-** మండల పరిధిలోని తొండూరు పాటి మీద వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ పూజారి నాగరాజశర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చనలు ఆకు పూజ పూజ కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించారు. అర్చకులు పంచామృతాలు తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించడం జరిగింది.

# గ్రంథాలయ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు



**తొండూరు మన జనప్రగతి 12:-**మండల పరిధిలోని తొండూరు గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ వసంత గారు మరియు అంగన్వాడీ టీచర్స్ సుజాత తదితరులు పాల్గొన్నారు వసంత గారు పిల్లలను ఉద్దేశించి సమ్మర్ క్యాంపులో వారికి కొన్ని విషయాలను తెలియజేశారు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు ప్రతిదినము చదివి విజ్ఞానం పెంచుకోవాలని తెలియజేశారు పేపర్ క్రాఫ్ట్ డ్రాయింగ్ కాంపిటీషన్స్ రేపు నిర్వహిస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమానికి పిల్లలు25 మంది హాజరయ్యారని గ్రంథాలయాధికారిణి స్వరూపారాణి తెలియజేశారు.


# ఘనంగా హనుమాన్ జయంతి



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి మే 12:-** వైశాఖ దశమి హనుమాన్ జయంతి పర్వదినాన్ని ప్రొద్దుటూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బొల్లవరం ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలోని హనుమాన్ వారికి, బుడ్డాయపల్లెలో వున్న హనుమాన్ వారికి, పాత మార్కెట్ లోని హనుమంతుల వారి ఆలయంలో, టూ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోని అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో, వైఎంఆర్ కాలనీ లోని సత్యనారాయణ స్వామి వారి ఆలయంలోని కార్యసిద్ధి హనుమాన్ ఆలయంలో, రిజిస్టర్ ఆఫీసు సమీపంలోని హనుమాన్ ఆలయంలో, పట్టణంలోని తదితర ప్రాంతాల్లో వున్న హనుమంతుల వారి ఆలయాలలో ముందుగా ఆలయ మూల విరాట్టుకు ప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలం కరణ, వడమాలాలలంకరణ, ఆకు పూజ, మహా నివేదనం, మహా మంగళహారతితో పాటు వైఎంఆర్ కాలనీలోని కార్యసిద్ధి హనుమాన్ వారికి సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణము, శ్రీ సీతారామ లక్ష్మణ హనమత్ సమేత తులాభా రం, సాయంత్రం సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయ ణము, భజనలు, కీర్తనలు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు, బుడ్డాయపల్లె హనుమాన్ ఆలయం వద్ద అన్నప్ర సాద వితరణ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన డంతో అన్ని ఆలయాల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
13 -05-2026

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అతికారి క్రిష్ణ



**సిద్ధవటం మన జనప్రగతి మే 12:–** మండలంలోని లింగంపల్లి గ్రామంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో ఆయనను సత్కరించారు. రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి వీరాంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని అతికారి కృష్ణ ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆంజనేయ భక్తుడని, ఆయన చేపట్టే ప్రతి కార్యక్రమంలో స్వామి ఆశీస్సులు ఉంటాయని పేర్కొన్నారు. ఆలయం నుంచి పెన్నా నదికి వెళ్లేందుకు రహదారి ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేయగా, అధికారులతో మాట్లాడి రహదారి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన కూటమి పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీలేఖ భర్త జనసేన యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్, ఒంటిమిట్ట సింగిల్ విండో అధ్యక్షులు జయకృష్ణ, ఆలయ చైర్మన్ సింగంశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ మాజీ పార్లమెంటు ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, జనసేన సీనియర్ నేత అతికారి చిన్న వెంకటయ్య, పసుపులేటి గంగయ్య, విజయ్, నిమ్మకాయల జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 37వ డివిజన్‌లో పారిశుధ్య పనుల పరిశీలన




**కడప మన జనప్రగతి మే 12:–**కడప నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా "మన కడప – స్వచ్ఛ కడప" కార్యక్రమం భాగంగా సోమవారం 37వ డివిజన్‌లో పారిశుధ్య పనులను విస్తృతంగా పరిశీలించారు. వక్కలపేట, ఎర్రబడి స్కూల్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి జోనల్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి అధికారులు తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు డివిజన్‌లోని ప్రధాన వీధులు, కాల్వల శుభ్రత పనులను సమీక్షించారు. చెత్త పేరుకుపోకుండా సమయానికి తొలగించాలని, కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నగర అభివృద్ధి, పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. స్థానిక టిడిపి నాయకులు మన్సూర్ అలీ ఖాన్, యువరాజ్, పాలకొండ చైర్మన్ రెడ్డయ్య యాదవ్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్, కూటమి కార్యకర్తలు, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట మన జనప్రగతి మే 12:–**రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ చైర్మన్ తలిశెట్టి రమేష్ మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు చమర్తి జగన్ మోహన్ రాజుని ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. పలువురు పార్టీ ముఖ్య నాయకులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రొయ్యల ఫీడ్ ధరల పెంపుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం

● రొయ్యల రైతులపై అదనపు భారం మోపే విధంగా ఫీడ్ ధరల పెంపు సమంజసం కాదన్న మంత్రి ● పెంచిన ధరలను వెంటనే నిలిపివేయాలని ఫీడ్ కంపెనీలకు నోటీసులు జారీ ● రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి మన జనప్రగతి మే 12:–** రాష్ట్రంలోని ఆక్వా రైతులను ఇబ్బందులకు గురిచేసే విధంగా రొయ్యల ఫీడ్ కంపెనీలు ఏకపక్షంగా ధరలు పెంచడం సరైన విధానం కాదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రొయ్యల ఫీడ్ తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల ధరలు పెరిగిన నేపథ్యంలో వనామీ ఫీడ్‌పై కిలోకు రూ. 8, టైగర్ రొయ్యల ఫీడ్‌పై కిలోకు రూ. 10 పెంచినట్లు సమాచారం అందిందన్నారు. ఇప్పటికే సాగు వ్యయాలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులపై ఈ ధరల పెంపు మరింత భారం మోపే పరిస్థితి తీసుకొచ్చిందని తెలిపారు. APSADA చట్టం ప్రకారం రైతు సంఘాలతో సంప్రదింపులు జరిపిన అనంతరమే ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఫీడ్ కంపెనీలు ఆ నిబంధనలను పాటించకుండా వ్యవహరించడం ఆందోళనకరమన్నారు. ఈ విషయంపై ఫిషరీస్ కమిషనర్ ఇప్పటికే ఫీడ్ తయారీ సంస్థలకు రైతులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించినప్పటికీ, ధరల పెంపును అమలు చేయడం సమంజసం కాదన్నారు. రైతుల ఆందోళనలు, సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో పెంచిన ధరల అమలును తక్షణమే నిలిపివేయాలని సంబంధిత ఫీడ్ తయారీ సంస్థలకు ఫిషరీస్ కమిషనర్ ద్వారా నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఈ అంశంపై రైతు సంఘాలు, ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులతో నేడు (బుధవారం) ఉదయం సమావేశం నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని లక్షలాది ఆక్వా రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షానే నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## అమరావతి రైతులకు 98 శాతం ప్లాట్ల కేటాయింపు పూర్తి: మంత్రి నారాయణ





**అమరావతి మన జనప్రగతి మే 12 :–** రాజధానికి భూములిచ్చిన రైతులకు 98 శాతం ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని మంత్రి పి నారాయణ తెలిపారు. ఇప్పటివరకు 30,753 మంది రైతులు 35,017 ఎకరాల భూములు ఇవ్వగా, అందులో 30,079 మంది రైతులకు సంబంధించిన 34,527 ఎకరాలకు ప్లాట్ల కేటాయింపు పూర్తయిందన్నారు. ఇంకా 674 మంది రైతులకు సంబంధించిన ప్లాట్ల కేటాయింపు మాత్రమే పెండింగ్‌లో ఉందని చెప్పారు. అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్ల నిర్మాణాలను పరిశీలించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రైతులకు కేటాయించిన ప్లాట్లలో 89 శాతం రిజిస్ట్రేషన్ పూర్తయిందని వెల్లడించారు. కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు, ఇతర సాంకేతిక కారణాలతో మాత్రమే కొంతమంది రైతుల ప్లాట్ల రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉందన్నారు. రాజధానిలో ప్లాట్ల కేటాయింపులు పూర్తిగా ఆన్‌లైన్ లాటరీ విధానంలో పారదర్శకంగా నిర్వహించామని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ దురుద్దేశంతోనే వైసీపీ అనవసర ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, లేఅవుట్ రోడ్లు, భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే క్వార్టర్లను వారం రోజుల్లో జీఏడీకి అప్పగిస్తామని, ఎమ్మెల్సీ క్వార్టర్లను మరో 15 రోజుల్లో హ్యాండోవర్ చేస్తామని మంత్రి చెప్పారు. అలాగే మంత్రుల బంగ్లాలు, అధికారుల భవనాలు, గ్రూప్–1, గ్రూప్–2 భవనాల పనులు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌కు రైతులు ముందుకు రాని ప్రాంతాల్లో మాత్రమే తప్పనిసరి పరిస్థితుల్లో భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చామని, కోర్టు నిర్ణయం ప్రకారమే ముందుకు వెళ్తామని మంత్రి నారాయణ తెలిపారు.

## పాల్తూరులో వై. భీమిరెడ్డి జన్మదిన వేడుకలు

● ఘనంగా నిర్వహించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



**ఉరవకొండ మన జనప్రగతి మే 12:–** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత, ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి కుమారుడు వై. భీమిరెడ్డి పుట్టినరోజు వేడుకలు పాల్తూరు గ్రామంలో అత్యంత ఉత్సాహంగా జరిగాయి. తమ ప్రియతమ నేత జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు మాలింగ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన నాయకులు, భీమిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మాలింగ రామకృష్ణ, శ్రీనివాసులు, సుంకన్న. జంగల్ వన్నూరుస్వామి, గురుస్వామి, షబ్బీర్, గోవిందు. నాగిరెడ్డి, గడప గారి బసవరాజు, శనేశ్వరయ్య. డి. రాముడు, నాగరాజు, మంజు. సర్వర్ షాప్, ఓబులేసు, వెలగొండ, సురేంద్ర, కేశన్న.లు పాల్గొన్నారు

## చౌడూరు ఏపీఐఐసీ భూముల వివాదంపై రాచమల్లు విమర్శలు

●రైతులకు న్యాయం చేయకుండా పరిశ్రమల పేరుతో భూములు స్వాధీనం చేసుకోవద్దని హెచ్చరిక



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి మే 12:–** మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మంగళవారం మండలంలోని చౌడూరు గ్రామంలో ఏపీఐఐసీ భూముల వద్ద విలేకరులతో మాట్లాడుతూ, గతంలో ఈ భూములను గ్రామానికి చెందిన దాదాపు 20 మంది రైతులు ఇసుక తిన్నెలను సరిచేసి, నల్లమట్టి తోలి, పైపులైన్ సదుపాయం కల్పించి భారీ వ్యయప్రయాసలకు ఓర్చి వ్యవసాయానికి అనువుగా మార్చుకున్నారని తెలిపారు. ప్రస్తుతం వారు ఆ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రతిపాదించారని ఆరోపించారు. మూడు నెలల క్రితం కూడా రైతులకు సహజ న్యాయం ప్రకారం నష్టపరిహారం, ప్రత్యామ్నాయ భూమి వంటి అంశాలు పరిష్కరించకుండా చర్యలు చేపట్టారని, దీనికి వ్యతిరేకంగా తాము కోర్టును ఆశ్రయించగా స్టేటస్ కో ఆర్డర్ వచ్చినట్లు వెల్లడించారు. ఇక్కడ పనిచేస్తున్న అధికారులు ఎమ్మెల్యే అలాగే ఆయన కుమారుడు నంద్యాల కొండారెడ్డి ఇతర ప్రాంతాలకు ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్న విధానాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బంది పెట్టిన వారు భవిష్యత్తులో తగిన ఫలితాలు అనుభవించక తప్పదని హెచ్చరించారు. ఈ ప్రాంతంలో ఇసుక తరలింపుల వల్ల చౌడూరు, కాకిరేనిపల్లె, శంకరాపురం, రంగసాయిపురం గ్రామాలకు నీటి ఎద్దడి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అలాగే పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఈ భూములు అనువైనవి కావని, నీరు వచ్చిన సందర్భంలో ప్రజలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. కోర్టు ఇచ్చిన స్టేటస్ కో ఆర్డర్‌ను అధికారులు గౌరవించాలని, ఎనిమిది వారాల్లో తమ వివరణ సమర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రసవత్తరంగా కొనసాగుతున్న సిపిఎల్ సీజన్-2 క్రికెట్ పోటీలు



**వాల్మీకిపురం మన జనప్రగతి మే 12:–** అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం పట్టణంలోని జీవీఎస్సీఎస్ గ్రౌండ్‌లో జరుగుతున్న చిత్తూర్ ప్రీమియర్ లీగ్ సీజన్–2 క్రికెట్ టోర్నమెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సీవీ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో సి.డి.సి.ఏ ఆకారంతో నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్లు ఉత్కంఠభరితమైన పోటీలతో అభిమానులకు క్రికెట్ వినోదాన్ని పంచుతున్నాయి. లీగ్ స్టేజ్–1లో భాగంగా మంగళవారం జరిగిన రెండో రోజు మ్యాచ్‌లు అత్యంత ఆసక్తికరంగా సాగాయి. ఉదయం 9 గంటలకు జరిగిన తొలి మ్యాచ్‌లో నితిన్ వారియర్స్ జట్టు, ఎన్‌కే స్పోర్ట్స్ జట్టుతో తలపడింది. రెండు జట్లు సమాన స్థాయిలో పోటీ పడినప్పటికీ, నితిన్ వారియర్స్ జట్టు సమిష్టి ప్రదర్శనతో విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన నితిన్ వారియర్స్ ఆటగాళ్లు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ మ్యాచ్‌లో నితిన్ వారియర్స్‌కు చెందిన ఆశీస్సు రెడ్డి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుని "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డును సొంతం చేసుకున్నారు. ఆయన ఆటతీరు మ్యాచ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మధ్యాహ్నం 1:30 గంటలకు జరిగిన రెండో మ్యాచ్‌లో పాయ్ వైస్రాయ్ తిరుపతి మరియు హైపెరియన్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ కూడా ఆఖరి వరకు ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. హైపెరియన్ జట్టు క్రమశిక్షణతో కూడిన ఆటతీరుతో విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా వారి బౌలర్లు ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌పై ఒత్తిడి తీసుకువచ్చి మ్యాచ్‌ను తమవైపు తిప్పుకున్నారు. ఈ మ్యాచ్‌లకు ముఖ్య అతిథులుగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్, వాల్మీకిపురం పట్టణ సీఐ రాఘవరెడ్డి హాజరై ఆటగాళ్లను అభినందించారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని రాష్ట్ర స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిత్తూర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షుడు గుండ్లూరు శ్రీధర్ కుమార్, కార్యదర్శి సతీష్ యాదవ్, అన్నమయ్య జిల్లా క్రికెట్ కోచ్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొని టోర్నమెంట్ నిర్వహణను పర్యవేక్షించారు. టోర్నమెంట్ ప్రారంభం నుంచే స్థానిక ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రతి మ్యాచ్‌ను పెద్ద సంఖ్యలో అభిమానులు వీక్షిస్తూ ఆటగాళ్లను ఉత్సాహపరుస్తున్నారు. నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తూ టోర్నమెంట్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా నేమకల్లు అంజన్నకు ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్ మన జనప్రగతి మే 12:–** మండల పరిధిలో నేమకల్లు గ్రామంలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జయంతి వేడుకలు పురస్కరించుకుని స్వామివారిని ప్రత్యేక పుష్పాలంకరణతో అలంకరించి భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. ఈ సందర్భంగా నలుమూల ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి అంజన్నను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అనీల్ కుమార్ చార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున పవిత్ర జలాలతో స్వామివారి విగ్రహానికి అభిషేకం చేసి, అనంతరం పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ఆకుల పూజలు నిర్వహించారు. అలాగే ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
13 -05-2026

## ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



**వేంపల్లె మన జనప్రగతి మే 12:**-మండలం లోని అయ్యవారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గంగమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా జరిగాయి. మంగళవారం మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో జరిగిన శ్రీ గంగమ్మ తల్లి వేడుకల్లో టిడిపి పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి, జడ్పీటీసీ మారెడ్డి లతాలు కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించారు. అలాగే ప్రత్యక పూజాలు చేశారు. ఆలయాన్ని సందర్శించిన బిటెక్ కుటుంబ సభ్యులను ఆలయ ధర్మకర్త మండలి స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. సాయంత్రం అయ్యవారిపల్లెలో పుర వీధుల గుండా అమ్మవారి విగ్రహలను గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి 8గంటలకు ఆలయంలో ఆవరణంలో నెల్లూరు వారిచే కోలాటం అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట చేయనున్నారు. ఈ సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు కూడ చేపట్టనున్నారు. అన్నదాన కార్యక్రమం కూడ చేపట్టారు.

## ఓర్లాండోలో తెలుగువారితో శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయ సమావేశం



**అన్నమయ్య మన జనప్రగతి మే 12:**-అమెరికా దేశంలోని ఫ్లోరిడా రాష్ట్రం, ఓర్లాండో పట్టణంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. డా.మోహన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో తెలుగువారితో పాటు ప్రముఖ వైద్యులు, రాయచోటి ప్రాంతానికి చెందిన వాసులతో ఆయన సన్నిహితంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా అక్కడి ఆరోగ్య వ్యవస్థ, ప్రజల ఆరోగ్యంపై అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సదుపాయాలపై విస్తృతంగా చర్చించారు. వైద్య రంగంలో అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. అదే సమయంలో సమావేశంలో మదర్స్ డే వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగి, పాల్గొన్న వారందరికీ మంచి అనుభూతిని కలిగించింది.

## సింహాద్రిపురంలో వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు



**సింహాద్రిపురం మన జనప్రగతి మే 12:** కడప జిల్లా సింహాద్రిపురంలోని ఏడు బిళ్ళల బావి సమీపంలో వెలసిన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమజ్జయంతి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ మూర్తిని మినీ ట్రాక్టరుపై అందంగా అలంకరించి, గ్రామ వీధుల్లో వైభవంగా ఊరేగించారు. ఈ గ్రామోత్సవంలో ఎల్లనూరు చిన్నారులు చేసిన కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల లయబద్ధమైన కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో సింహాద్రిపురం మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు భారీగా ప్రసాద వినియోగం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# గండి క్షేత్రంలో కనులపండువగా మహా కుంభాభిషేక మహోత్సవాలు



### హనుమజ్జయంతి వేళ సహస్ర కలశాభిషేకం

### పాల్గొన్న మంత్రి ఆనం, ఎన్డీఏ ప్రముఖులు

**చక్రాయపేట మన జనప్రగతి మే 12:**కడప జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం గండి క్షేత్రం ఆధ్యాత్మిక చైతన్యంతో విరాజిల్లుతోంది. రూ. 28.5 కోట్ల భారీ వ్యయంతో సర్వాంగ సుందరంగా పునర్నిర్మించిన గండి వీరాంజనేయ స్వామి ఆలయ మహా కుంభాభిషేక మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మే 8న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు (మే 13)నేటి వరకు కొనసాగనున్నాయి. హనుమజ్జయంతిని పురస్కరించుకుని క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మూలమూర్తికి సహస్ర కలశాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు,అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి క్షేత్రాన్ని దర్శించుకుని ఆలయ పునర్నిర్మాణ క్రతువులో భాగంగా జరిగిన కుంభాభిషేకంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి, పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి,టీడీపీ జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి,కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి,జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి,కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య,బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చదివిరాళ్ల రాజేష్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డి,బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి సహా ఇండియాకుంటిమికి చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పూజ కార్యక్రమాల అనంతరం ప్రముఖుల అందరికీ ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదలను అందజేసి ఆశీర్వచనాలు పలికారు. కుంభాభిషేక వేడుకలను కళ్లారా చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో గండి క్షేత్రం కిటకిటలాడుతోంది. ఎండ తీవ్రత దృష్ట్యా మరియు భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు,పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

# జగనన్న కాలనీల్లో రూ.168 కోట్ల అవినీతి.!

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లుపై ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి సంచలన ఆరోపణలు

### జగనన్న కాలనీల్లో రూ.168 కోట్ల అవినీతి జరిగిందన్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి





**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి మే 12:**-ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పై తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో జగనన్న కాలనీల పేరుతో భారీ స్థాయిలో అవినీతి జరిగిందన్నారు. లబ్ధిదారులకు తెలియకుండానే వారి పేర్లను ఓటర్ జాబితా నుంచి తీసుకుని ఇళ్ల మంజూరు ప్రక్రియ చేపట్టారని ఆరోపించారు. అలాగే ఇళ్ల స్థలాల కోసం తక్కువ ధరలకు బినామీ పేర్లతో భూములు కొనుగోలు చేసి, వాటిని ప్రభుత్వానికి అధిక ధరలకు విక్రయించారని పేర్కొన్నారు. ప్రొద్దుటూరులో 23 వేల ఇళ్లు మంజూరు చేసి, చాలా వరకు నిర్మాణాలు పూర్తి కాకముందే కాంట్రాక్టర్లకు దాదాపు రూ. 63 కోట్లు ప్రభుత్వం నుంచి చెల్లింపులు జరిగాయని తెలిపారు. అదనంగా రూ. 10 కోట్ల విలువైన ఐరన్, ఇసుక, సిమెంట్ కొనుగోలు చేసినట్లు బిల్లులు చూపించినప్పటికీ, కాలనీల్లో స్టీల్ కనిపించడం లేదని విమర్శించారు. నిజమైన లబ్ధిదారుల నుంచి ఒక్కొక్కరి వద్ద సుమారు రూ. 35 వేల వరకు వసూలు చేశారని కూడా ఆరోపించారు. భూముల కొనుగోలు నుంచి మొత్తం రూ. 168 కోట్లు ఖర్చు చేసినప్పటికీ, ప్రస్తుతం ఆ కాలనీల్లో 160 మంది ప్రజలు కూడా నివసించడం లేదన్నారు. నివసిస్తున్నవారికి కూడా సరైన మౌలిక సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. తనపై, తన కుమారుడిపై వస్తున్న విమర్శలకు తాను స్పందించనని, ప్రజలకు తన నిజాయితీ తెలుసని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి స్పష్టం చేశారు. తాను రాజకీయ ప్రత్యర్థులకు కాదు, ప్రజలకే జవాబుదారినని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్. ముక్తియార్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు వడ్ల శ్రీనివాసాచారి, నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, నాయకులు నంద్యాల హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం కాకినాడ నుంచి హిసార్ వెళ్లేందుకు రైలు ప్రారంభం

### కాకినాడ జిల్లాలో 683 కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు

### త్వరలో జోధ్పూర్, వారణాసి, ఢిల్లీలకు కాకినాడ నుంచి రైళ్లు: ఎంపీ ఉదయ శ్రీనివాస్ వెల్లడి



**కాకినాడ మన జనప్రగతి మే 12:**-కాకినాడ నుంచి హర్యానా రాష్ట్రంలోని హిసార్ వెళ్లే నూతన రైలును మంగళవారం ఉదయం కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్లో జండా ఊపి ప్రారంభించారు. అంతేకాకుండా కాకినాడ జిల్లాలో పలు రైల్వే అభివృద్ధి పనులు నిమిత్తం 683 కోట్ల రూపాయలతో జరుగుతున్నాయని వాటిలో కొన్ని పూర్తి చేసుకోగా మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయన్నారు. అలాగే త్వరలో కాకినాడ నుంచి రాజస్థాన్లోని జైపూర్, యుపి లోని వారణాసి, దేశ రాజధాని ఢిల్లీలకు కూడా ప్రత్యేక రైలు వేయనున్నట్లు ఎంపీ వెల్లడించారు. హిసార్ వెళ్లే రైలు 2705 కిలోమీటర్లను 56 గంటల పాటు ప్రయాణం కొనసాగుతుందని చెప్పారు. ఈ రైలు ప్రజలకు ఉపయుక్తంగా ముస్లింలు పుణ్యక్షేత్రంగా భావించే అజ్మీర్ కూడా ఈ రైలు వెళుతుందని చెప్పారు. రైలుకు జండా ఊపి ప్రారంభించిన అనంతరం టౌన్ రైల్వే స్టేషన్లో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విలేకరులతో సమావేశం నిర్వహించి వివరించారు. కాకినాడ నుండి వెళ్లే ప్రయాణికులు అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని రైళ్ళను నూతనంగా ప్రారంభిస్తామని చెప్పారు. షిరిడికి వెళ్లే వారి కోసం మరిన్ని సీట్ల సంఖ్య పెంచనున్నట్లు వివరించారు. కేంద్ర రైల్వే మంత్రి కాకినాడపైన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అందులో భాగంగానే కొన్ని రైళ్ళను వారానికి ఒకసారి తిరిగేవి గాను, కొన్ని రోజువారి రైలు గాను మార్చిన సంగతిని గుర్తు చేశారు. రా అన్న కాలంలో కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణికులకు మెరుగైన సదుపాయాల కల్పనకు రైల్వే శాఖ విశేష కృషి చేయనున్నట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చెప్పారు. జనసేన నాయకులు ఆకుల శ్రీనివాస్, మచ్చ గంగాధర్ రావు, బండి సుజాత, బట్టు లీల, వై సోనీ ఫ్లోరెన్స్, జాహ్నవి, కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ మేనేజర్ కే శ్రీనివాసరావు, సిసిఐ పి మధు, సామర్లకోట సిటిఐ డి సుబ్రహ్మణ్యం, సామర్లకోట ఎస్ఎస్ఇ ఎం రత్నచందు బాబు, సిబిఎస్ఆర్ పి చల్లారావు, టెలికం జెఇ కే ప్రద్యుమ్న, టిటిఐ టి రత్నసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**వేంపల్లె మన జనప్రగతి మే 12:** శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి అనుసంధానంలోని మైయిన్ బజార్లో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిం చారు. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహనికి పూలమాలలతో ప్రత్యేక ఆలకరణ చేపట్టారు. రెండు రోజుల నుండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూ జలతో పాటు హుమాలు చేపట్టారు. శ్రీవీరాంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని వేంపల్లెలోని పుర వీధు ల గుం డా గ్రామోత్సవం చేశారు. ఆలయంలో కోలాటాలు, భజనలు చేపట్టారు. ఆలయానికి వచ్చిన భక్తులకు సర్వ దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం చైర్మన్ పివి రమణ, ఆలయ ఇఓ కడప సుభాష్, ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# గోవిందవాడలో ఆర్డిటి ఆధ్వర్యంలో కిషోర బాలికలకు అవగాహన



**బొమ్మనహల్ మన జనప్రగతి మే 12 :-** మండల పరిధిలోని గోవిందవాడ గ్రామ ఆర్‌డీటీ పాఠశాలలో ఆర్‌డీటీ ఆధ్వర్యంలో కిషోర వికాసం కార్యక్రమం నిర్వహించారు ,ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ..11 నుండి 18 సంవత్సరాల బాలికలకు “మన సమస్యలుమన పరిష్కారం” అంశంపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాల్య వివాహాలు,పౌష్టికాహారం,గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ అంశాలపై విద్యార్థినులకు వివరించారు. విద్యతో పాటు మంచి ఆరోగ్య సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుపాల్ బాయి,అంగన్వాడీ టీచర్లు, జడమ్మ,సులోచన,త్రివేణి, మంగమ్మ,మరియు వైద్య సిబ్బంది ఆర్‌డీటీ కోఆర్డినేటర్ కృష్ణయ్య, కిషోర బాలికలు పాల్గొన్నారు.

మన
# జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

13 -05-2026

## రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి మన జనప్రగతి మే 12 :-** రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి వామన మూర్తి, సదరన్ రైల్వే అధికారులు, అగ్రికల్చర్ అధికారులు, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని




ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి, అర్కోణం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, రేణిగుంట-కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారుఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి,శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, అనురాధ, రోజ్ మాండ్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఏపీఐఐసీ తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, శ్రీ సిటీ లీగల్ అడ్వైజర్ సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ ఆధికారులు భాస్కర్, చంద్రశేఖర్, భార్గవి, శివప్రసాద్, భూసేకరణ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలపై ప్రత్యేక దృష్టితో వేగవంతంగా పనులు పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ క్షేత్రస్థాయి పర్యటన**


**పీలేరు, మన జనప్రగతి మే 12:-** అన్నమయ్య జిల్లా అభివృద్ధి, రైతాంగ సంక్షేమం, సాగునీటి వనరుల బలోపేతం లక్ష్యంగా చేపట్టిన పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్, డ్వామా, ఉద్యానవన, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి మంగళవారం పీలేరు నియోజకవర్గంలో విస్తృతంగా క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. **జలధారజలహారతి పనుల పరిశీలన** పీలేరు మండలం రేగల్లు పంచాయతీ కమ్మపల్లి వద్ద ఉన్న గొలుసుకట్టు చెరువులకు సంబంధించిన అమ్మ చెరువు బోడిగుట్ట నుంచి వచ్చే ఫీడర్ ఛానల్ ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ గొలుసుకట్టు చెరువుల ద్వారా దాదాపు ఆరు చెరువులు నిండే అవకాశముందని అధికారులు వివరించారు.అలాగే బాలంవారిపల్లి పంచాయతీ గుర్రంవారిపల్లె వద్ద కొత్తనకుంట నుంచి సెట్టిగుంటకు వచ్చే ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించి, పనులు నాణ్యతతో, నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని అధికారులను



ఆదేశించారు.అగ్రహారం చెరువుకు అభివృద్ధి చర్యలు అగ్రహారం గ్రామంలో ఉన్న చెరువును కలెక్టర్ పరిశీలించారు. చెరువు అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. **అడవిపల్లి రిజర్వాయర్ పరిశీలన** తదుపరి కె.వి.పల్లి మండలంలోని అడవిపల్లి రిజర్వాయర్ను కలెక్టర్ సందర్శించారు. పెండింగ్లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో హెచ్ఎన్ఎస్ఎస్ పనులు పూర్తి చేయడానికి అవసరమైన కార్యాచరణను ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. **మామిడి, టమాటా తోటల పరిశీలన** పీలేరు మండలం రేగల్లు గ్రామపంచాయతీ పరిధిలో రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటలను కలెక్టర్ పరిశీలించారు. రైతు శ్రీకాంత్ రెడ్డి సాగు చేస్తున్న 15 ఎకరాల మామిడి తోటను సందర్శించి, పండ్ల రక్షణ కోసం ఏర్పాటు చేసిన కవర్లను పరిశీలించారు. దిగుబడి, మార్కెట్ ధరలు, సాగు పరిస్థితులపై రైతుతో మాట్లాడారు. ఇతర రైతులు కూడా ఈ విధానాన్ని అనుసరించేలా అవగాహన కల్పించాలని ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు.అనంతరం రైతు కుమార్ నాయుడు సాగు చేస్తున్న టమాటా తోటను పరిశీలించి, పంట యాజమాన్యం, చీడపీడల నివారణ, ఎరువుల వినియోగం, దిగుబడి అంశాలపై వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. **ఆధునిక సాగు పద్ధతులు అనుసరించాలి** ఈ సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ..., రైతులు ఆధునిక సాగు విధానాలు, సేంద్రీయ ఎరువుల వినియోగం, డ్రిప్ ఇరిగేషన్ వంటి నీటి పొదుపు పద్ధతులను అనుసరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ, పంటల బీమా, ఉద్యాన అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకొని అధిక ఆదాయం పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ విటల్ ప్రసాద్, రిటైర్డ్ ఎస్ఈ వెంకటరామయ్య, డ్వామా పీడీ వెంకటరత్నం, ఉద్యానవన శాఖ అధికారి సుభాషిణి, డీపీఓ రాధమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 1 నాటికి స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్వహణలోకి రావాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప మన జనప్రగతి మే 12:-** జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటవుతున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులను జూన్ 1వ తేదీ లోపు పూర్తి చేసి పాఠశాలల పునఃప్రారంభం లోపు నిర్వహణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. కేసి డా. నిధి మీనా, కేఎంసీ కమిషనర్ హెచ్.ఎస్. భావనతో కలిసి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్ గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ భవన నిర్మాణాల పురోగతిపై.. సంబంధిత జిల్లా, క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత శుచిగా, రుచి కరంగా అందించేందుకు వినూత్నంగా అమలు చేస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ వ్యవస్థ.. జాతీయ స్థాయిలో అత్యుత్తమ పురస్కారంతో పాటు, ఇతర రాష్ట్రాలకు కూడా స్ఫూర్తినిస్తోందన్నారు. ఈ విధానాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేసేందుకు.. అన్ని మండలాల్లో వేగవంతంగా నిర్మాణాలను చేపట్టడం జరుగుతోంద న్నారు. అందుకు సంబంధించి నిర్మాణ పనుల్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 28 లోపు అన్ని రకాల నిర్మాణ పనులను పూర్త చేసి.. రెండు రోజులు ట్రయల్ రన్ కూడా నిర్వహించాలన్నారు. ఇందులో ఏవైనా సమస్య లు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. స్మార్ట్ కిచెన్ లో ఏర్పాటు చేసే.. పరికరాల కోసం టెండర్, కొనుగోలు, ఆయా పాఠశాలలకు ఫుడ్ ట్రాన్స్ పోర్టేషన్ కు అవసరమైన వాహనాలు మొదలైన అంశాలపై సమీక్షించారు. నిర్మాణం, పరికరాల ఏర్పాటు తదితర అన్ని పనులను జూన్ 1వ తేదీలోపు పూర్తి చేసి కిచెన్ షెడ్స్ ను ట్ తీసుకురావాలన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కడా కూడా జాప్యం జరగకూడదని హెచ్చరించారు.స్వయం సహాయక సంఘాల ద్వారా స్మార్ట్ ఫార్మింగ్ ఏర్పాటుకు ఆయా మండలాల్లో



సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కిచెన్ గార్డెన్స్, కూరగాయల తోటల పెంపకం, కొనుగోలు సంబందిత అంశాలపై ఎపి సీఎన్ఎఫ్, డీఆర్డీఏ అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందిం చాలన్నారు. సిపిఓ హజరతయ్య, స్మార్ట్ కిచెన్ల పర్యవే క్షకులు జోయల్ విజయకుమార్, డిఆర్డిఏ పిడి రాజ్య లక్ష్మి, పీఆర్ ఎస్ఈ మద్దన్న, డిఎవో శంశుద్దీన్, నేచు రల్ ఫార్మింగ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, హౌసింగ్ పీడి రాజరత్నం, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ శ్రీనివాసులు, అదనపు డిఎవో అశోక్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, ఎల్డిఎం జనార్ధనం, నాబార్డు డిడిఎం విజయ్ విహారి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులు, కాంట్రాక్టు ఏజెన్సీ, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, యాంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం సందర్శించిన అధ్యక్షుడు భూపతి రాజు




**కాకినాడ మన జనప్రగతి మే 12:-** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు భూపతి రాజు ఈశ్వర్ రాజు వర్మ (సాయిబాబా రాజు) జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. శిబిరంలో పిల్లలకు అందిస్తున్న శిక్షణ విధానం, నిర్వహిస్తున్న కార్యక్రమాలను సమీక్షించారు.ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులతో ఆయన ముచ్చటించి, అక్కడ నిర్వహిస్తున్న విద్యా మరియు సృజనాత్మక కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ కొత్త విషయాలను నేర్చుకుంటున్న తీరు చూసి ఆయన ఆనందం వ్యక్తం చేశారు.శిబిరంలో బోధిస్తున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా శిక్షణ అందిస్తున్నారని ప్రశంసించారు. అలాగే, విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని కొత్త జ్ఞానం సంపాదించాలని సూచించారు.విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆర్.వి. రమణమూర్తి నిర్వహించిన మ్యాజిక్ షో విద్యార్థులను మంత్రముగ్ధులను చేసి అలరించింది. అనంతరం జేఎన్టీయూకే అసిస్టెంట్ డైరెక్టర్ చి. సుధాదేవి ఆధ్వర్యంలో ప్రతిరోజు జరుగుతున్న యోగా శిక్షణలో భాగంగా విద్యార్థులు ముఖ్య అతిథుల సమక్షంలో యోగాసనాలు ప్రదర్శించారు.డీఆర్డీఏ శిక్షణా నిపుణులు ఎం. సత్యబాల కమ్యూనికేషన్ స్కిల్స్పై శిక్షణ అందించగా, టీ. సునీత పేపర్ క్రాఫ్ట్ (ఒరిగామి)పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్.ఏ.సి) పాలంకి నాగరాజు, ఉప గ్రంథాలయ అధికారి (ఐ/సి) కె. కిషోర్, సీనియర్ అసిస్టెంట్ ఎం. శ్రావ్య, గ్రంథాలయ సిబ్బంది ఏ.వి.ఎస్. నాగేంద్ర కుమార్, టీ. వీర్రాజు, ఎన్.వి.ఎస్. ఫణీంద్ర కుమార్, జి. దుర్గా ప్రసాద్, వి. అరుణ, కార్యాలయ సిబ్బంది ఎస్. రాజు, టీ. సాయి వెంకటరావు పాల్గొన్నారు. స్థానిక పాఠశాలలకు చెందిన 96 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన్నారు.

## బేడా బుడగ జంగం హక్కులపై కలెక్టర్కు వినతి పత్రం

- **ఎస్సీలకు సమానంగా సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్**
- **విద్యార్థులకు స్కాలర్షిప్లు,బెనిఫిట్స్ కల్పించాలని విజ్ఞప్తి**
- **సానుకూలంగా స్పందించిన కలెక్టర్ చెరుకూరి శ్రీధర్**



**కడప మన జనప్రగతి మే 12:-**బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పస్తం అంజి, మోతే పెద్ద జమ్మయ్య ఆధ్వర్యంలో కడప జిల్లా కొత్త కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాల కలెక్టర్ల సదస్సులో బేడా బుడగ జంగం కులానికి ఎస్సీలకు అందుతున్న సంక్షేమ పథకాలను సమానంగా అందించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.అలాగే, విద్యార్థులకు స్కాలర్షిప్లు, వివిధ ప్రభుత్వ పథకాలు, విద్యా మరియు సామాజిక బెనిఫిట్స్ అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. బుడగ జంగం సమాజానికి కూడా ఎస్సీలకు లభిస్తున్న అన్ని రకాల సౌకర్యాలు వర్తింపజేయాలని కోరారు.ఈ వినతిపై స్పందించిన కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ముఖ్యమంత్రి సూచనల మేరకు సంబంధిత అధికారులకు విషయం తెలియజేసి, అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. త్వరలో సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించి వివరాలు అందిస్తారని తెలిపారు.కలెక్టర్ సానుకూల స్పందనకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బేడా బుడగ జంగం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు తాడికొండ రవికుమార్, యువజన అధ్యక్షులు మోతే నాలాప్ప, గంగాధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ మెంటర్లలకు ఎంటిఎస్... హర్షం వ్యక్తం చేస్తున్న మెంటర్లు

**వేంపల్లె మన జనప్రగతి మే 12:-** ఆర్జీయూకేటీ పరిధిలోని ఆయా ట్రిపుల్ ఐటీల్లో ఐటి విభాగంలో పని చేస్తున్న మెంటర్లకు కనీస కాలపరిమితి వేతనం (ఎంటిఎస్) పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మెంటర్లుకు జీతాలు పెరగడంతో ఆయా ట్రిపుల్ ఐటీల్లో పని చేస్తున్న మెంటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్జీయూకేటీ పరిధిలోని నూజివీడు, ఒంగోలు, ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయి), శ్రీకాకుళం క్యాంపస్లలో పనిచేస్తున్న 44 మంది మెంటర్లకు లబ్ది చేకూరనున్నది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు ఉన్నత విద్యా శాఖ జీవో 78 విడుదల చేసింది. జూనియర్ లెక్చరర్ల బేసిక్ తో సమానంగా మెంటర్లకు కూడ కనీస కాలపరిమితి వేతనం చెల్లింపులు జరగనున్నాయి. ఆర్జీయూకేటీ గవర్నింగ్ కౌన్సిల్ 2008-09, 2009-10 విద్యా సంవత్సరాల్లో నోటిఫికేషన్ ల ద్వారా హోం రూం ట్యూటర్స్ (హెచ్ ఆర్ టిఎస్) నియమించడానికి అనుమతి ఇచ్చింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 426 మంది మెంటర్లను కాంట్రాక్ట్ ప్రాతిపదికన ట్రిపుల్ ఐటీల్లో నియమించారు. మెంటర్లుగా హోదా లేకుండా చేయడంతో ప్రస్తుతం ట్రిపుల్ ఐటీల్లో మెంటర్లు అందరూ ఐటి విభాగంలో పనిచేస్తున్నారు.గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో 5 ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులకు జనవరి 2022 నుండి సవరించిన పే స్కేల్స్ ప్రకారం కనీస కాలపరిమితి వేతనం పొడిగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. 2023లో ట్రిపుల్ ఐటీలో పని చేస్తున్న 43 మంది మెంటర్లుకు కూడ ఎంటిఎస్ వేతనాన్ని చెల్లించాలని హైకోర్టులో రిట్ పిటిషన్ వేయడం జరిగింది. దీంతో మెంటర్లుకు కూడ ఎంటిఎస్ వేతనాన్ని చెల్లించాలని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. కోర్టు ఆదేశాల ప్రకారం క్యాంపస్ లోని వసతి గృహాల నుండి ఖాళీ చేసిన 10 మంది మెంటర్లుకు ఎటువంటి మినహాయింపులు లేకుండా పూర్తి ఎంటిఎస్ వేతనాన్ని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. క్వార్టర్లలో నివసించే మెంటర్లకు వేతనం నుండి అద్దె మినహాయింపు ఉన్నట్లు ఆదేశాలు ఇచ్చారు. తాజా వేతన పొడిగింపు కేవలం కోర్టు తుది తీర్పుకు లోబడి మాత్రమే ఉంటుందని ఆదేశాలలో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వుల వల్ల భవిష్యత్తులో ఉద్యోగ క్రమబద్ధీకరణ లేదా ఇంక్రిమెంట్లపై ఎటువంటి హక్కు ఉండదని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్నది. ఆర్థిక శాఖ ఆమోదంతో జారీ అయిన ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. మెంటర్లకు ఎంటిఎస్ వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఐటి శాఖ మంత్రి లోకేష్, రిజిస్ట్రార్ అమరేంద్ర కుమార్, ఉన్నత విద్య మండలి అధికారులకు ఇడుపులపాయి మెంటర్లు కృతజ్ఞతలు తెలిపారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174